# దళిత గిరిజన చట్టాలతో డైరీ తీసుకొని రావడం అభినందనీయం..

**నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కె.మనోహర్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** దళిత గిరిజన చట్టాలతో డైరీ తీసుకొని రావడం అభినందనీయమని నాగర్‌కర్నూల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మనోహర్ అన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డైరీని బుధవారం ఎస్పీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సమాజంలో తరతరాలుగా వస్తున్న అంతరాలు తొలగిపోయి ఆర్థికంగా, సామాజికంగా ప్రజలందరు అభివృద్ధి చెందినప్పుడే సమాజం ముందుకు సాగుతుందన్నారు. దళిత గిరిజన చట్టాల పౌర సమాచార హక్కులను, దేశం కోసం అహర్నిశలు పాటు పడిన సామాజిక రుగ్మతల రూపుమాపేందుకు కృషి చేసిన మహానుభావుల జీవిత చరిత్రను సంక్షిప్తంగా పొందుపర్చమన్నారు. డైరీ ఆవిష్కరణలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, సీనియర్ నాయకులు సత్యనారాయణ, భాస్కర్, హన్మంతు, కృష్ణ, మల్లేష్ తదితరులు ఉన్నారు.



డైరీ ఆవిష్కరిస్తున్న నాగర్‌కర్నూల్ ఎస్పి కె.మనోహర్

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## అన్ని వ్యవస్థల నిర్వీర్యం దారుణం...

**- కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సంక్షేమం.. అభివృద్ధి...**

**- మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ శాఖలు నిర్వీర్యమయ్యాయని, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖలతో పాటు పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్ల పేద బడుగు, బలహీన వర్గాల వర్గాలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం నియోజకవర్గంలోని తాడూర్ మండలం చర్ల తిరుమలాపురం గ్రామంలో హత్ సే హత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార ఆర్భటాలకే ప్రాధన్యతనివ్వడం వల్ల ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందక ఇబ్బందులు ఎదుర్కొవడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం వల్ల ఆర్థిక భారం పడుతుందన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను భారీగా పెంచారని ఆవేదన వ్యక్తం చేయడంతో పాటు రాహుల్‌గాంధీ ఇటీవల పూర్తి చేసిన భారత్ జోడో కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుందని, గ్రామాల్లో పాదయాత్ర సందర్భంగా ప్రజల సమస్యలు తెలుస్తున్నాయని, తమ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమ పథకాలు అందాయి తప్ప కేసీఆర్ పాలనతో ప్రజలకు ఒరిగిందేమి లేదని విమర్శించారు. 24 గంటల విద్యుత్ సరఫరా వ్యవసాయ పొలాలకు అందడం లేదని, ప్రాజెక్టులకు డిస్టిబ్యూటర్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల పూర్తి ఆయకట్టుకు నీరు అందడం లేదన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. గ్రామ మాజీ ఎంపీటీసీ రఘు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, అర్థంరవి, శ్రీనివాస్‌రెడ్డి, బాలగౌడ్, ఐతోల్, లక్ష్మయ్య, పాండు, గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## హాత్ సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలి..

**మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి**

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన హత్ సే హత్ జోడో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్ సే హత్ జోడో పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేయాలని ప్రతి మండలం గ్రామాల్లో ప్రతి కార్యకర్త కూడా ఒక సైనికుడిలా పని చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేలా వారి ప్రణాళిక సిద్ధం చేసుకోని ఖచ్చితంగా రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పాదయాత్రలో ప్రజలు కార్యకర్తలు, నాయకులు, మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ కరపత్రం ఇచ్చి డోర్ స్టిక్కర్ అతికించి కాంగ్రెస్ పార్టీ రేపు అధికారంలోకి వస్తే రుణమాఫీ రూ.2లక్షలు చేస్తాం, రైతు బంధు రూ.6వేలు, పెన్షన్ రూ.3వేలు అని ప్రతి ఇంటికి తిరిగి చెప్పాలని ఆయన సూచించారు. రేపు అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ ఎవరు భయపడవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, పట్టణ మాజీ అధ్యక్షుడు డి.కిరణ్ కుమార్, హాత్ సే హాత్ జోడో ఇంచార్జీలు, కౌన్సిలర్ బ్రహ్మం, రవి, కిరణ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, ఉమ్మల్ల రాములు, సమ్మద్, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి సోషల్ మీడియా అధ్యక్షులు దేవన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జాన్ సేవాలాల్, ఇంద్ర నాగన్న, ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు ఎల్లయ్య, ప్రవీణ్ కుమార్ రెడ్డి, వనపర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్షయ్, దిలీప్, వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహ, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, పెబ్బేరు మండల అధ్యక్షులు విజయ్‌వర్ధన్ రెడ్డి, గణపురం మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి

# ఆన్..5 దందా..!

ఆన్ ఫైవ్..ఈ పదం వినగానే ఎక్సైజ్ శాఖ, మద్యం, వైన్ షాపులతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ తెలుస్తుంది. ఎమ్మార్పీ ధర కంటే రూ.5ఎక్కువగా అమ్ముతున్నారని.. మండల కేంద్రాల్లో రెండు వైన్ షాపులు ఉన్న వద్ద సిండికేట్ అయి ఈ దందాకు తెరలేపుతారు. అంతా పక్కగా..ప్రణాళికతో ఏడాది ప్యాకేజీ సెట్ చేస్తారు. గల్లీ టు జిల్లా, లోకల్ లీడర్ టు జిల్లా బాస్ వరకు ఎవరికి అందేదది వాళ్లకి ప్రతి నెలా ముట్టచెబుతారు. జిల్లా పెద్దలకు మాత్రం వన్ ఇయర్ ప్యాకేజీ ఉంటుంది. ఒక్కో వైన్ షాప్ నుంచి రూ.2- 3లక్షల వరకు ఎక్సైజ్ శాఖకు ముడుపుల మూట అందుతుండడంతో ఎంతైనా అమ్ము కోండి అనే తీరులో నడుస్తున్నది మద్యం దందా. అందుకే కొన్ని ఓట్ల ఎంఆర్‌పీ కంటే రూ.5,10,15 ఎక్కువగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారు. మరీ రాష్ట్ర బృందం తనిఖీలు చేసిన ప్పుడు బయట పడదా అంటే తూ తూ మంత్రంగానే తనిఖీలు జరుగుతయాని బాహాటంగానే చెప్పడం గమనార్హం.



- కొన్ని చోట్ల అదనంగా రూ.10,15 అమ్మకాలు
- అధిక ధరలకు దర్జాగా మద్యం విక్రయాలు
- ఉమ్మడి జిల్లాలో చాలా మండల కేంద్రాల్లో ఇదే తీరు
- ముడుపులతో మురిసిపోతున్న ఎక్సైజ్ శాఖ?
- లోకల్ పోలీస్ టు ఎక్సైజ్ సర్కిల్ వరకు..
- గల్లీ లీడర్ నుంచి జిల్లా బాస్ వరకు..
- ఎవరి లెక్క వారికి..ఎవరి ప్యాకేజీ వారికి..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మద్యం దందా మూడు బీర్లు.. ఆరు విస్కీలు అనే చందంగా సాగుతున్నది. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ కాదు.. తక్కువ అమ్మినా నిబంధనలకు విరుద్ధం. అయినా ఇవేవి తమకు పట్టవంటూ వ్యాపారులు యథేచ్ఛగా వ్యాపారం చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం నాలుగు డివిజన్లు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల ఉన్నాయి. జడ్చర్ల, కోస్గి, మహబూబ్ నగర్, నారాయణపేట, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, తెలకపల్లి, ఆత్మకూరు, కొత్తకోట, వనపర్తి, అలంపూర్, గద్వాల కలిపి 14 సర్కిళ్లున్నాయి.

**బెల్టు షాపుల దందా..**

ఎక్సైజ్, పోలీస శాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో బెల్టు షాపుల నిర్వాహకులు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. అధిక ధరలకు, వేలాపాలా లేకుండా మద్యం విక్రయిస్తుండడంతో పల్లెలు మద్యం మత్తులో తూగుతున్నాయి. గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ దుకాణాలు నడుస్తున్నప్పటికీ అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ షాపుల్లో దొరకని మద్యం బెల్టు షాపుల్లో దొరుకుతుందంటే ఏ స్థాయిలో మద్యం దందా కొనసాగుతుందో ఇట్టే తెలుస్తున్నది. కొన్ని రకాల బ్రాండ్లు మద్యం దుకాణల్లో విక్రయించరు. కానీ బెల్టు షాపుల్లో మాత్రం సదరు బ్రాండ్లు అందుబాటులో ఉంటాయి. కానీ రేట్ ఎక్కువగా ఉంటుంది. ప్రణాళిక ప్రకారమే అధిక సేల్స్ ఉన్న కొన్ని రకాల బ్రాండ్లు కేవలం బెల్టు దుకాణాల్లో మాత్రమే దొరుకుతాయి. అలా కొన్ని ప్రాంతాల్లో సిండికేట్ అయి విక్రయాలు జరుపుతూ మందుబాబుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు.

**ఎంఆర్‌పీకంటే అధికంగా..**

కొత్త మండలాల్లో, పాత మండలాల్లో సైతం రెండు, మూడు మద్యం దుకాణాలు ఉన్న చోట సిండికేట్ అయితారు. ఒకటి హోల్ సేల్, మరొకటి రిటైల్ అమ్మకాలు జరుపుతారు. ఇక వాళ్ల ఆడిందే ఆట.. వాళ్ల చెప్పిందే ధర. ఎంఆర్‌పీ కంటే అధికంగా విక్రయిస్తారు. బాటిల్‌పై రూ.5 లేదా రూ.10 ఎక్కువకు అమ్ముతారు. ఇందంతా అధికారులకు, స్థానిక నేతలకు తెలియదా అంటే అంతా తెలిసే చేస్తారు. ఎవరి లెక్క వారికి ముట్టజెబుతారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని అధిక ధరలకు మద్యం విక్రయాలు నిలిపివేయాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

## 6275మంది అర్హత..

- 15నుంచి కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు పరీక్షలు
- స్టేడియం గ్రౌండ్ పరిశీలించిన ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** పోలీస్ శాఖలోని కానిస్టేబుల్, ఎస్సై భర్తీ క్రమంలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రిలిమినరీ పరీక్షలో 7మార్కులు కలిపినందుకు ఉమ్మడి జిల్లాలో 6275మంది అర్హత సాధించినట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. అభ్యర్థులకు పీఎంటీ,పీఈటీ పరీక్షలు నిర్వహించేందుకు ఈ నెల 15నుంచి 21 తేదీలను ఖరారు చేసినట్లు తెలిపారు. ఈమేరకు బుధవారం ఎస్పీ సిబ్బందితో కలిసి మహబూబ్‌నగర్ జిల్లా స్టేడియం గ్రౌండ్‌ను పరిశీలించారు. ఈ మేరకు పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా నుంచి 4512 మంది పరుషులు, 1763 మంది మహిళలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఎస్పీ వెంట ఎస్పీ రాములు, డీఎస్పీలు మహేశ్, శ్రీనివాసులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సురేశ్, అప్పలనాయుడు, టెక్నికల్ టీం ఎస్సై రాఘవేందర్ ఉన్నారు.





స్టేడియం గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ నరసింహ

## ఎన్నికల హామీలను విస్మరించిన తెలంగాణ ప్రభుత్వానికి పాలన చేసే హక్కు లేదు...

**- టీపీసీసీ ఉపాధ్యక్షులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్**

**ఊర్కొండ, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని, పరిపాలన చేసే నైతిక హక్కు కోల్పోయిందని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎర్ర శేఖర్ అన్నారు. బుధవారం ఊర్కొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డితో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పేద, బలహీన వర్గాల ప్రజల నడ్డి విరుస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి పరిపాలన చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండ కాలయాపన చేసిందని, అందులో భాగంగానే రైతు రుణమాఫీ, డబుల్ బెడ్‌రూమ్స్, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వకుండా గాలి మాటలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ఏ గ్రామంలోకి వెళ్లిన ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై దుమ్మెత్తిపోస్తున్నారన్నారు. రైతులకు 24 గంటల కరెంట్ చెబుతున్నారు కానీ ఎక్కడ ఇస్తున్నారో సూచించాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రచార ఆర్భటాలకే ప్రాధన్యతనివ్వడం వల్ల ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందక ఇబ్బందులు ఎదుర్కొవడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం వల్ల ఆర్థిక భారం పడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను భారీగా పెంచారని ఆవేదన వ్యక్తం చేయడంతో పాటు రాహుల్‌గాంధీ ఇటీవల పూర్తి చేసిన భారత్ జోడో కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుందని, గ్రామాల్లో పాదయాత్ర సందర్భంగా ప్రజల సమస్యలు తెలుస్తున్నాయని, తమ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమ పథకాలు అందాయి తప్ప కేసీఆర్ పాలనతో ప్రజలకు ఒరిగిందేమి లేదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కంఠం విజయుడు, నాయకులు అయ్యూబ్‌పాషా, వహీద్, మనోహర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అజహర్, శ్రీశైలం, షైబాజ్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

# మన్యంకొండలో ఘనంగా దర్బారుసేవ..!

- ముత్యాభరణ అలంకరణలో స్వామివారి దర్శనం
- ముగిసిన బ్రహ్మోత్సవాల సేవలు
- కొనసాగనున్న జాతర
- దాసంగాలతో స్వామివారికి భక్తుల నైవేధ్యాలు



మన్యంకొండలో దర్బారుసేవ నిర్వహిస్తున్న పురోహితులు



మన్యంకొండలో అళహరి రామయ్యకు పూజలు చేస్తున్న అళహరి



**దేవరకద్ర, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దర్బారుసేవ పూజా కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి అ ంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్రఘట్టాన్ని తిలకించడానికి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చారు. రథోత్సవం జరిగిన రెండవరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో బాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండువలా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అయితే బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు స్వామివారిని శేషవాహనంపై ఉంచి ఈ సేవ నిర్వ హించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భుక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయా రు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళీ గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ కూడ వివిద పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దీంతో బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే స్వామివారి వివిధ సేవలు ముగిసాయి. అయితే జాతర మాత్రం ఇంకా నెల రోజులపాటు కొనసాగుతుంది. ఈ నెల రోజులు శని, సోమ వారాలలో భక్తులు మన్యంకొండ అధికసంఖ్యలో తకలివస్తారు. మన్యంకొండ స్వామివారి బ్రహ్మోత్సవాలు గతనెల 31న అంగరంగా వైభవంగా ప్రారంభమైన విషయం విధితమే.

**ముత్యాభరణ అలంకరణలో స్వామివారి దర్శనం**

మన్యంకొండలో దర్బారుసేవ సందర్భంగా స్వామి వారు శేషవాహనం పై ఊరేగుతూ ముత్యాభరణ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలు, ముత్యాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అయితే ఉత్సవాల సందర్భంగా దేవస్థానానికి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలిరావడం కొనసాగుతూనే ఉంది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతిపాత్రమైన దాసంగాలను భక్తులు సమర్పించి స్వామివారిని దర్శించుకొన్నారు. మరికొంతమంది తలనీలాలు సమర్పించారు.

**అళహరి రామయ్యకు ప్రత్యేక పూజలు..**

మన్యంకొండ బ్రహ్మోత్సవాల సేవలు ముగింపు సందర్బంగా దేవస్థానం ఏర్పాటుకు ప్రధానకారకుడైన అళహరి వంశానికి చెందిన అళహరి రామయ్యకు దేవస్థానంలోని హనుమాద్దసుల మండపంలో ఈ పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది సేవలు ముగింపు రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అళహరి రామయ్య చిత్రపటాననికి పూలమాలలు వేసి ఈ పూజలు నిర్వహించారు. అలాగే దేవస్థానంలో వసంతోత్సవం పూజా కార్యక్రమాన్ని కూడ ఘనంగా నిరహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి:తల్లోజు ఆచారి

**వెల్దండ, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** గ్రామ గ్రామాన బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఆకృతిగార్డెన్‌లో బుధవారం బీజేపీ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షులు వై.విజయేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ పాలన చూసి ప్రపంచ దేశాల నాయకులు హర్షిస్తున్నారని తెలిపారు. సబ్బండ వర్గాల సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని, వచ్చే ఎన్నికల్లో కేంద్రంతో పాటు రాష్ట్రంలో అధికారం కైవసం చేసుకుంటామని, ప్రతి కార్యకర్త తమ తమ స్థానాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రాబోవు రోజుల్లో బీజేపీవేనని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు వై.శేఖర్‌రెడ్డి, నర్సి రెడ్డి, శ్రీనివాసులు, దువ్వాసి రామస్వామి, సత్యనారాయణచారి, చక్రవర్తి, బాలస్వామి, శ్రీనివాసాచారి, రాజేందర్‌రెడ్డితో పాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆచారి

## జోరుగా కొనసాగుతున్న హత్ సే హత్ జోడో యాత్ర...



**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తిలో 3వ రోజు హత్ సే హత్ జోడో యాత్ర జోరుగా కొనసాగుతోం ది. హత్ సే హత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో నిర్వహించిన వివిధ సంక్షేమ పథకాలను, నీతివంతమైన పాలన గురించి రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపల్లి జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, గోపాల్, సైదులుయాదవ్, దాస్యనాయక్, ఆంజనేయులు, శంకర్‌నాయక్, షాకర్, శ్రీను, పాండురంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## కౌకుంట్లలో విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ..



**దేవరకద్ర,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవతరగతి విద్యార్థులకు బీఆర్‌ఎస్ నాయకులు స్టడీమెటీరియల్(ఆల్ఇన్‌వన్) పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం స్వర్గీయ ఆల రఘుపతిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వీటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. మారిన పరీక్షపేపర్లను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ఆల ప్రత్యేకంగా పదవతరగతి విద్యార్థులకోసం ఈ స్టడీమెటీరియల్(ఆల్ఇన్‌వన్) తయారు చేయించారు. పాఠశాలలోని దాదాపు 84 మంది విద్యార్థులకు ఈ స్టడీమెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణశ్రీకాంత్,వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి,యంపీటీసీ కిష్టన్న,సర్పంచులు సకిలాల శివరాజ్,శ్రీనివాస్‌రావులతో పాటు నాయకులు శ్రీకాంత్,రామకృష్ణ,తుమ్మల శేఖర్‌రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్‌హాఖ్‌లతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి..

### కౌకుంట్ల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**దేవరకద్ర,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని దేవరకద్ర మండలం కౌకుంట్లలో బుధవారం తహశీల్దార్ శివరాజ్‌కు ఏఐపికేఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. అలాగే డాక్టర్ స్వామినాథన్ కమీషన్‌ను అమలుచేయాలని వారు డిమాండ్‌చేశారు. పేద,మధ్యతరగతి రైతుల రుణాలను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపికేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిహెచ్.రాంచందర్,జిల్లా కమిటీ సభ్యులు కొండారెడ్డి, రాజిరెడ్డి,శివారెడ్డి,దశరథ, కిష్టారెడ్డి,యంద్రన్న,ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు సాంభశివుడు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో బిజెపి కార్యవర్గ సమావేశం..



**దేవరకద్ర,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** దేవరకద్ర ఉమ్మడి మండల పరిదిలోని కౌకుంట్ల మండల బిజేపి కార్యవర్గ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి దేవరకద్ర నియోజకవర్గ బిజేపి ఇంచార్జి ఎగ్గని నరసింహ్మలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎగ్గని నరసింహ్మలు మాట్లాడుతూ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీఆర్‌ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలముందుకు తీసుకెళ్ళాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నిరుద్యోగులు ఎక్కువ అయ్యారని ఆయన ఆరోపించారు. దేవరకద్ర నియోజకవర్గ గడ్డ మీద వచ్చే ఎన్నికల్లో బీజేపి జెండా ఎగురడం ఖాయమన్నారు. దీనికి బిజేపి నాయకులు సిద్దంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో బిజేపి జిల్లా నాయకులు గొల్ల అంజనేయులు,నాయకులు కోట్ల శ్రీనివాస్‌రెడ్డి,వడ్లబాల్‌రాజ్,సంగాల రవీందర్‌రెడ్డి,సింగారపు కృష్ణారెడ్డి,అంజనేయులు,శ్రీనివాస్‌యాదవ్,అంజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి,వెంకటేశ్ గౌడ్,నరేంద్రగౌడ్‌లతో పాటు బూత్‌ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీహరి..



**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** ఖిల్లాఘణపురం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐ గా శ్రీహరి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్ఐ శ్రీహరి జోగులాంబ గద్వాల జిల్లా నుండి బదిలీపై వచ్చారు. మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్సై శ్రీహరి తెలిపారు. గతంలో ఎసైంసగా విధులు నిర్వర్తించిన వెంకటేష్ గౌడ్ 22నెలల పాటు మండల ప్రజలకు సేవలు అందించారు. శాంతిభద్రతల పరిరక్షణలో చేసిన సేవలకు మండల ప్రజలు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ కు బాదా హృదయాలతో వీడ్కోలు తెలిపారు. ఎస్ఐ వెంకటేష్ గౌడ్ మండల పరిధిలోని ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రజలకు విధి నిర్వహణలో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ..



**మూసాపేట,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** మూసాపేట మండల పరిధిలోని అచ్చాయిపల్లి గ్రామంలో బుధవారం అధికారులతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీటీసీ ఇంద్రయ్య సాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ఇంద్రయ్య సాగర్ మాట్లాడుతూ అందత్వ రహిత తెలంగాణ కోసం తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీడీఓ స్వరూప, ఎంపీఓ సరోజ, డా.జైపాల్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సంతోషి, ఏఎన్‌ఎమ్ రాణి, ఉపసర్పంచ్ ఖాదర్, గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్, ఆంజనేయులు, వెంకటేష్, రమేష్, శశికళ, ఆశ వర్కర్లు మాధవి, మమత, గిరిజ పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలు విజయవంతం చేయాలి..



**అమరచింత,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** ఈనెల 15నుండి18 వరకు 3రోజులు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో అచల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభలు జరుగుతాయ ని ఈ మహాసభలకు రైతులు, వ్యవసాయ కూలీలు భారీగా పాల్గొని విజయవంతం చే యాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్ కోరా రు. బుధవారం అమరచింత మండల పరిధి లోని పామిరెడ్డిపల్లి గ్రామంలో జాతీయ మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ బడ్జెట్‌లో ఉపాధి హామీకి నిధులు తగ్గిం చడం కూలీల పట్ల కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ది నిరూపించుకుందని ఆయన అన్నారు. ఉపాధిహామీ రైతుల సమస్యలు చర్చించడానికే మహాసభలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో పి.శంకర్, మోహన్, నరసింహ్మా, రాజు, మల్లేష్, మహ్మద్, శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

# డబ్బులు వసూల్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** వనపర్తి పాత బస్టాండ్ పేరుతో డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కోరారు. వనపర్తి పాత బస్టాండ్ రిఓపెన్ చేయనందుకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత బస్టాండ్ పై గతంలో పోరాటం చేసిన సమయంలో అప్పటి డీవీఎం శ్రీధర్, మంత్రి నిరంజన్ రెడ్డి పాత బస్టాండ్ ను పునర్మిణానం చేసి రీ ఓపెన్ చేస్తామని హామీ ఇవ్వడంతో వనపర్తి ప్రజలు సంతోషపడ్డారని తెలిపారు. కానీ కొందరు జలగలు ప్రైవేటు వారితో కుదుర్చుకున్న ఒప్పందం లావాదేవీల వల్ల పాత బస్టాండ్ రీ ఓపెన్ చేయడం లేదని విమర్శించారు. డీ.ఎం ను తప్పుదోవ పట్టిస్తున్నారని మంత్రి పేరు చెప్పుకొని ఒక కండక్టర్, ఇద్దరు ప్రజాప్రతినిధులు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. వారి ఆటలు ఇకపై సాగవని తెలిపారు. అలాంటి వారిని నమ్మొద్దని కోరారు. ఆర్టీసీ డిపోలో ఒకరిద్దరూ ఎలాంటి అనారోగ్యం లేకున్నా తమ ఉద్యోగాలు కాకుండా, ఇతర రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకుంటూ ఒకరిద్దరు ప్రజాప్రతినిధుల అండతో ఆర్టీసీ డిపోను నాశం చేస్తున్నారని తెలిపారు. దానిలో భాగంగానే పాత బస్టాండ్ ను త్వరగా ఓపెన్ కాకుండా చేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై ఆర్టీసీ పెద్దలు, జిల్లా కలెక్టర్, మంత్రి నిరంజన్ రెడ్డి చర్యలు తీసుకోని పాత బస్టాండ్ ఓపెన్ చేయాలని. చైనా బజార్‌ను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, గంధం సుమన్, ఆనంద్ రావు, పీర్లగుట్ట యాదయ్య, యువకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



పాత బస్టాండ్ లో నిరసన తెలుపుతున్న అఖిలపక్ష నాయకులు

## ఉద్యాన ఉద్యోగాల భర్తీకి జీవో జారీ చేయాలని విద్యార్థుల ధర్నా...

**పెద్దమందడి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** ఉద్యాన విస్తరణ అధికారుల పోస్టులకు సంబందించిన జీవోను వెంటనే విడుదల చేయాలని మోజర్ల కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల ముందు విద్యార్థులు బుధవారం ధర్నాకు దిగారు. పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి సమీపంలో ఉన్న కొండ లక్ష్మణ్ ఉద్యాన కళాశాల ముందు విద్యార్థులు ధర్నా గేటు ముందు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తరువాత పోస్టులు ఉద్యాన విస్తరణ అధికారులు జీవో జారీ చేయాలేదని అందువల్ల ఉన్నత చదువులు చదువుకున్న ఉద్యోగాలు లేక ఎదురుచూస్తున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యాన చదువులు అద్వాన్నంగా తయారయ్యాయని ఇప్పుడు జరుగుతున్న శీతాకాలం అసెంబ్లీ సమావేశంలో వెంటనే ఈ జీవోను జారీ చేసి తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వెంటనే అసెంబ్లీ సమావేశాల్లో జీవోను విడుదల చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాలలో ఉన్న విద్యార్థులు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి తమ నిరసనలు తెలిపుతామని విద్యార్థులు ఆరోపించారు.



ఉద్యాన ఉద్యోగుల భర్తీకి జీవో జారీ చేయాలని కళాశాల గేటు ముందు ధర్నా చేస్తున్న విద్యార్తులు

## రూ.3లక్షలు ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలి..

**అమరచింత,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** అమరచింత మండల కేంద్రంలో పేదలకు పట్టాలిచ్చిన ప్లాట్లలో ఇండ్ల నిర్మాణానికి రూ.3లక్షల సహాయం, మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా సభ్యులు అమరచింత మండల కార్యదర్శి అబ్రహం డిమాండ్ చేశారు. అమరచింత మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం లబ్దిదారులతో కలిసి ధర్నా చేశారు. బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2008లో సర్వే నెంబర్ 149లో అమరచింత మున్సిపాలిటీ పరిధిలో 135మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. ప్రస్తుతం కొందరు స్థలాల్లో ఇండ్ల నిర్మాణం కోసం బేస్‌మట్లు కడుతున్నారన మరి కొందరు ఆర్థిక ఇబ్బందులతో ఆలోచనలో ఉన్నారన్నారుజ నిర్మాణానికి, నివాసానికి నీళ్ల, కరెంటు అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కాలనీకి వెళ్లేందుకు రహదారి తదితర వసతులు లేవన్నారు. సొంత స్థలం గతవారిక ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామని ప్రభుత్వం ఆశ చూపి ఇప్పుడు రూ.3లక్షలకు తగ్గించిందన్నారు. సహాయం, మౌలిక వసతులు తక్షణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమరచింత పట్టణ సీపీఐ కార్యదర్శి ఎ.భాస్కర్, సహాయ కార్యదర్శి శ్యాంసుందర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, మండల కమిటీ సభ్యులు ఎర్రన్న లబ్దిదారులు పాల్గొన్నారు.



మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించం..

### పీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్..

**అమరచింత,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేసి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేస్తున్నరని కాంగ్రెస్ నాయకులపై దాడులు చేస్తే సహించమని పీసీసీ మాజీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ హెచ్చరించారు. బుధవారం అమరచింత మండల పరిధిలోని మస్తీపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలపై జరిగిన దాడిలో గాయపడాన వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులపై దాడులు చేస్తే ప్రతిదాడులకు పూనుకుంటామని అలాగే హాత్ సే హాత్ జోడో యాత్రకు భారీగా వచ్చిన గిరిజనులు కాంగ్రెస్ మీటింగ్ అయిన మరుసటిరోజు అధికార పార్టీకి చెందిన నాయకులు గిరిజన తాండాలో ఎక్సైజ్ అధికారులతో దాడులు చేయించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు కేసులకు భయపడరని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయూబ్‌ఖాన్, మొగిలి గంగాధర్ గౌడ్, ఎస్.ఎమ్ అరుణ్ కుమార్, కే.జీ మహిందర్ రెడ్డి, శ్యామ్, సత్యన్న,మల్లేష్, మణివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మస్తీపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలను పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్

## గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుల ముందస్తు అరెస్ట్..

**మహమ్మదాబాద్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** మహమ్మదాబాద్ మండల గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులను మండల బీజేపీ నాయకులను బుధవారం ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ గురువారం రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు కేసీఆర్ ప్రభుత్వం గొల్లకుర్మలకు ఇచ్చిన హామీ మరిచి 2017లో మొదటి విడతగా గొర్రెల పంపిణీ చేశారు. మళ్లీ డీడీలు తీసిన రైతులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా మొన్నటి రాష్ట్ర ఆర్థిక బడ్జెట్‌లో డబ్బులు కేటాయించకుండా పథకాన్ని కాళేశ్వరంలో కలిపారని, అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలో చేయాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. అసలు మాకు గొర్రెలు, మేకలు ఇవ్వకుండా ముందస్తు అరెస్ట్‌లు ఏమిటోనని మండిపడ్డారు. మండల గొర్రెల కాపరుల అధ్యక్షులు కృష్ణ, శ్రీను, బేడి గోపాల్, నర్సింహ్మలు, రాములు, మల్లేష్‌లను ముందస్తు అరెస్ట్ చేశారు.





## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో మంగళవారం రాత్రి పార్థసా రథి థియేటర్ సమీపంలో కారు-బైక్ ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామానికి చెందిన మణికంఠ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించి మృతేదహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి తండ్రి రాజేందర్ తాను కలిసి చదువుకున్నామని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం గుర్తు చేసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ ఉప సర్పంచ్ అజీజ్ తదితరులు ఉన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి అవార్డ్సుకు నామినేషన్స్..

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి08 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినో త్సవాన్ని పురస్కరించుకొని సామాజిక, ఆర్థిక సాధికారిత అవా ర్డులకు ఎంపికైనా వారి నుండి రాష్ట్రస్థాయి అవార్డ్స్ కు నామినేష న్స్ కోరడమైనది. ఇట్టి అవకాశాన్ని జిల్లాలో స్త్రీ ఆర్థిక, సాంఘీక స్వా వలంబనలో చెప్పుకోదగ్గ విజయము సాధించినవారు వారు చేసిన కార్యకలాపాలు సాధించిన విజయాల వివరాలతో తేదీ 16/02/20 23 లోపు జిల్లా సంక్షేమ కార్యాలయానికి తమ నామినేషన్స్ సమ ర్పించాలని వనపర్తి జిల్లా సంక్షేమ శాఖ అధికారి కోరారు.

## 11న లోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి...

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు ఆధ్వర్యంలో మూడు బెంచీలు, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట కోర్టుల్లో ఈ నెల 11న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట కోర్టు కేంద్రాల్లో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. రాజీకి ఆమోదయోగ్యమైన అన్ని సివిల్, క్రిమినల్, మోటార్ ప్రమాద, కుటుంబ వివాద కేసులు పరిష్కరిస్తామన్నారు. కక్షిదారులు, న్యాయవాదులు, వివిధ సంస్థల అధికారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్కువ కేసుల పరిష్కారానికి తోడ్పడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు సూచించారు.

## పెండింగ్‌లో ఉన్న 27మంది రైతులకు ఎల్.టీ.రుణాలు మంజూరు చేయాలి...



**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** కల్వకుర్తి పీఏసీఎస్ పరిధిలో గత 6 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న 27 మంది రైతులకు సంబంధించి ఎల్.టీ. రుణాలు మంజూరు చేయాలని బుధవారం మహబూబ్‌నగర్‌లోని డీసీసీబీ చైర్మన్ నిజాంపాషాకు కల్వకుర్తి పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి పీఏసీఎస్‌కు రుణాలు అధిక సంఖ్యలో మంజూరు చేసి లబ్ధిదారులకు దోహద పడాలన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

### రూ.6979 ధర పలికిన కందులు

**దేవరకద్ర,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం 3 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ కందులకు అత్యధికంగా రూ.6979 ధర పలికింది. అలాగే అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది.అలాగే 212 కింటాళ్ళ ఉల్లిని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఉల్లికి అత్యధికంగా రూ.1600 ధర పలికింది. అతితక్కువగా రూ.900 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## కొండప్రశాంత్‌రెడ్డికి ఘనసన్మానం



**దేవరకద్ర,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం నెల్లికొండిలో దేవరకద్రకు చెం దిన టీపీసీసీ ఆర్గనై సింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి ఆ గ్రామ స్థులు ఘనంగా సన్మా నించారు. ఎల్లమ్మ తల్లి బండారు మహో త్సవానికి హాజరైన ఆయనకు ఈ సన్మానం చేశారు. ఈ సం దర్భంగా స్వాగతం పలికి శాలువవేసి పూలమాలలతో సత్కరించారు. అమ్మవారికి కొండప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు వెంకటేశ్,కృష్ణారెడ్డి,లక్ష్మీకాంతరెడ్డి,కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆబ్కారీశాఖ వాహనాల వేలం పొడగింపు..

**వనపర్తి క్రైమ్,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** వనపర్తి ఆబ్కారీ స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ కేసులో పట్టుబడి జప్తు అయి ప్రభుత్వపరం చేయబడిన వాహనాలకు వేలం ప్రకటన జారీ చేయబడింది. ఇట్టి వేలం 08/02/2023 న జరగాల్సిన వాహనాల వేలం ప్రజలలో తగినంత ప్రచారం కాకపోవడం వలన విస్తృత ప్రచారం కల్పించుటకై ఈ వేలాన్ని 15/02/2023 కు మార్చడం జరిగింది కావున వేలానికి జరిగే అన్ని ఏర్పాట్లు చేసుకొని వేలానికి విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా మద్య నిషేద, ఆబ్కారీ అధికారి కె.ప్రభువినయ్ వనపర్తి ఎస్ఎచ్ఓ ను ఆదేశించారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన జడ్పీటీసీ..



**మూసాపేట,ఫిబ్రవరి08 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అచ్చాయిపల్లి గ్రామంలో 16 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని స్థానిక నాయకులతో కలిసి బుధవారం జడ్పీటీసీ ఇంద్రయ్య సాగర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంకల్‌మద్ది ఉపసర్పంచ్ కోట్ల రవి, ఆంజనేయులు, శ్రీనివాసులు, అంజన్న, నాగయ్య, ఎర్రన్న, ఆంజనేయులు, దాసరి వెంకటేష్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హత్ సే హతో జోడో యాత్ర ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...



**మహమ్మదాబాద్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ తలపెట్టిన భారత్ జోడో యాత్ర సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకు వెళ్లుటకు హత్ సే హత్ జోడో యాత్రను తలపెట్టామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.ఎమ్.నారాయణ, గండేడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావులు అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి పరిగి నియోజకవర్గంలో హత్ సే హత్ జోడో యాత్ర ప్రచారాన్ని పుడూర్ మండలం మన్నెగూడ నుంచి కా ంగ్రెస్ పార్టీ నుంచి జెండావిష్కరించి నియోజకవర్గంలోని 7 మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులను మరియు కార్యకర్తలను చైతన్యం యాత్ర చేపడుతున్నామన్నారు. ఉమ్మడి గండేడ్ మండల అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## పశుమిత్రలకు కనీస వేతనం అందించాలి...

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**పశుమిత్రులకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లో చురుకుగా ఉన్న సభ్యురాలిని ఎంపిక చేసి ట్రైనింగ్ ఇచ్చి పశుమిత్రగా నియమించడం జరుగుతుందని, వీరంత అత్యంత పేద కుటుంబాలకు చెందిన బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలు అని ఆయన తెలిపారు. పశుమిత్రలు, పశు పోషకులకు, పశు సంవర్ధక శాఖలకు మధ్య వారధిలా పనిచేస్తూ పశువులకు వైద్య సేవలు, పశు పోషణపై అవగాహన కల్పిస్తూ పశుత్పత్తుల మార్కెటింగ్‌పై సమాచారమిస్తునా న్నరన్నారు. పశుమిత్రల పనిని క్రమబద్ధీకరించి కనీస వేతనం అందించాలనే డిమాండ్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. కార్యక్రంలో సీఐటీయూ నాయకులు అశోక్, చైతన్య, మంజుల, రాధా, లలిత, శిరీష, చరిత, శివలల, రాధా తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి...




**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఉన్నప్పటికి సక్రమంగా అమలు కావడం లేదని, వెల్ఫేర్ బోర్డులో నిధులు ఉన్న ప్రభు త్వం వాటిని దారి మళ్లించి కార్మికు లు ప్రమాద భారిన పడిన, వారి పిల్లల పెళ్లిండ్లు, కాన్పుల కోసం ఇ వ్వాల్సిన సహాయాలు సకాలంలో అందడం లేదని సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భవన నిర్మాణ కార్మికుల సమ స్యల పట్ల రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 12,13,14 తేదీల్లో ఆలిండియా మహాసభ అస్సం రాష్ట్రంలోని గౌహతిలో నిర్వహించనున్నారని, కార్మికులు అధిక సంఖ్యలో తరలివెళ్లి విజయవం తం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజుగౌడ్, యాదయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రాజు, మల్లయ్య, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## ఫలించిన కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు ప్రయత్నం...

**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**తప్పిపోయిన బాబు వేముల కురుమూర్తి అలియాస్ బబ్లును చేరదీసి పది రోజులు అతని మంచి చెడులను చూసుకున్న కల్వకుర్తి 7వ వార్డు కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు సోషల్ మీడియాలో కురుమూర్తి ఫోటో పెట్టి తెలిసిన వారు సమాచారమివ్వాలని ఆయన చేసిన ప్రయత్నం ఫలించింది. పూర్తి వివరాల్లోకి వెళితే కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలో ఈ నెల 2వ తేదీన తప్పిపోయిన బాబు వేముల కురుమూర్తి అలియాస్ బబ్లును కల్వకుర్తి కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు దగ్గర సంరక్షణలో ఉన్న విషయం తెలుసుకున్న పెద్దకొత్తపల్లి మండలం, యాపట్ల గ్రామానికి చెందిన అతని తల్లి లక్ష్మి, చిన్నమ్మ పద్మలు ఫోన్ చేసి తన బాబు భద్రంగా ఉన్న విషయం తెలుసుకొని కల్వకుర్తికి వచ్చి తన బాబును కలుసుకున్నారు. బుధవారం కల్వకుర్తి ఎస్ఐ రమేష్, 2వ ఎస్ఐ రాజు, ఐసీడీఎస్ మధు ఆధ్వర్యంలో బాబును వారి తల్లిదండ్రులకు గోరటి శ్రీనివాసులు అప్పగించారు. కార్యక్రమంలో దున్న సురేష్, దుర్గయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఆల్-మైనార్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**ఆల్-మైనార్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ చేతుల మీదుగా కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మైనార్టీల అభివృద్ధి, అభ్యున్నతికి దోహద పడాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో ఇజల్లా అధ్యక్షులు ఖాజామైనుద్దీన్, ప్రధాన కార్యదర్శి అబీద్ అలీ, ఉపాధ్యక్షులు సలీం, కార్యదర్శి ఖాజా సలీం, అజీమ్, ఖాజా, యూనుస్ తదితరులు ఉన్నారు.



## మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం..

**దేవరకద్ర,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** మృతి చెందిన సాటి స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దేవరకద్ర మండలం కౌకుంట్ల లో అశోక్ అనే వ్యక్తి ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మృతుడి స్నేహితులైన 1992-93 ఏడాది 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అశోక్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే మృతుడు కుటుంబ సభ్యులకు రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇదే తరహాలో గతంలో కూడా పూర్వ విద్యార్థులు సాటి స్నేహితుల కుటుంబాలకు పలుమార్లు అండగా నిలిచారు. మృతి చెందిన మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు.



# తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను దివిద్దాం...

- బడుగు, బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్...
- రాహుల్ సందేశ పత్రం గడప గడపకు...
- హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్...



గడప గడపకు ప్రచారం నిర్వహిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



ఊర్కొండపేట శ్రీ అభయాంజనేయస్వామి వారి సన్నిధిలో ఎర్ర శేఖర్

**ఊర్కొండ, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**దేశ చరిత్రలో ఎన్నడు లేనటువంటి, ఎప్పుడు చూడని కనీ, విని ఎరుగని విధంగా రాహుల్ గాంధీ చేపట్టినటువంటి భారత్ జోడో పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయినటువంటి యాత్ర అని టీపీసీసీ ఉపాధ్యక్షులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పేర్కొన్నారు. దేశంలో విభజించి పాలించే ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరితో ప్రేమ, స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి జీవించి దేశ ప్రజలందరు ఏకతాటిపై నడవాలని రాహుల్‌గాంధీ పాదయాత్ర చేపట్టారని ఆయన సూచించారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డితో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ప్రారంభించారు. ప్రతి గడప గడపకు తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశ పత్రాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడపకు రాహుల్‌గాంధీ సందేశాన్ని తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడానికి ప్రతి కార్యకర్త కంకణ బద్దులై పార్టీకి పనిచేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పేద, బలహీన వర్గాల ప్రజల నడ్డి విరుస్తున్నాయని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల వల్లనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉందని, అటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేసిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికి దక్కుతుందన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబమే బాగపడ్డది కానీ ప్రజలు కాదని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిఇగా పనిచేయాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్త ఆరు నెలల పాటు కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి తమ వంతు కృషి చేయాలని, వారికి అండగా ఉంటామని, ఎప్పుడు పిలిస్తే అప్పుడు ఏ గ్రామానికి రావడానికి అయిన సిద్ధంగా ఉన్నామని ఎర్ర శేఖర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కంఠం విజయుడు, ఆలయ మాజీ చైర్మన్ నర్సి రెడ్డి, నాయకులు అయ్యూబ్‌పాషా, వహిద్, మనోహర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అజహర్, శ్రీశైలం, షైబాజ్, ప్రవీణ్‌రెడ్డి, రాజు, ఆదినారాయణ, మాసం, షాకేర్, మధు తదితరులు ఉన్నారు.

### అభయుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు...

ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట శ్రీ అభయాంజనేయస్వామి ఆలయాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ దర్శించుకున్నారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని జడ్చర్ల నియోజకవర్గంలో అభయుడి సన్నిధి నుంచి ప్రారంభించాలనే సంకల్పంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డితో కలిసి ఎర్ర శేఖర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎర్ర శేఖర్‌ను శాలువాలతో సన్మానించారు.

## తెలంగాణ పోలీసుశాఖ ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి...

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బుధవారం ఉదయం ఐటీ కోర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల టెక్ టీమ్ ఆపరేటర్స్, స్టేషన్ రైటర్స్ కి ఎస్పీ కార్యలయంలోనే ట్రైనింగ్ సెంటర్ లో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్‌శాఖ ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి క్షుణ్ణంగా తెలుసుకోని వాటిని సమర్థవంతంగా ఉపయోగించడంలో వర్టికల్ అధికారులకు సహకరిస్తూ అవసరమైన సందర్భాల్లో వారికి ఆప్స్ నిర్వహణ విషయంలో శిక్షణ ఇస్తూ సాంకేతిక వాస్తవిక పరిస్థితులను అనుగుణంగా, ప్రతి వర్టికల్ అధికారి తన యొక్క విధులను సమర్థవంతంగా నిర్వర్తించడానికి ఉపయోగపడేట్లుగా వాడటంలో అనుసంధాన కర్తగా ఉండాలని అంతేకాకుండా వివిధ స్థాయిలలో సాంనఏతిక సమస్యలను తొలి దశలోనే గుర్తించి పరిష్కరిస్తూ స్టేషన్ కు చెందిన నేర సమాచారిన్ని సీసీటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. సావంకేతిక నూతన విషయాలను తెలుసుకోని ప్రభావంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. నూతన సాంకేతిక విషయాలపై శిక్షణ ద్వారా ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు సంబందించిన విషయాలను అధికారులకు ఆన్‌లైన్ లో పంపాలని, పోలీస్ స్టేషన్ కు సంబందించిన ముఖ్య విషయాలను చేపట్టే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ పొందుపరచాలని ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఎస్‌హెచ్‌ఓ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. అన్ని నేరాలు, యాక్సిడెంట్స్, సీసీటీవీ, ల్యాండ్ మార్క్స్ అన్ని జియో ట్యాగ్ ద్వారా ఎప్పటికప్పుడు క్రైమ్ మ్యాపింగ్ లో అప్డేడ్ అవుతున్నాయా లేదా అనేది చూడాలని విధుల నిర్వహణలో ఏర్పడే సందేహాలు, అవలంబించవలసిన విధానాలను అమలు గురించి జిల్లా పరిధిలోని ఐటీ కోర్ టీం సహాయ తీసుకోని విధులు సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్ లలోని టెక్ టీం ఆపరేటర్స్, స్టేషన్ రైటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సబ్సిడీ రుణాలను వినియోగించుకోవాలి..

**జల్లాఘణపురం,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామం మహిళలతో బుధవారం అడిషనల్ డీఆర్డీఓ రుణుక సమావేశమై ముచ్చటించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్డీఓ రేణుక మాట్లాడుతూ మహిళలు సబ్సిడీ రుణాలను వినియోగించుకోని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మహిళా మండలి సంఘం సహకారంతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మహిళలు ఆదాయ వనరులను పెంపొందిచు కోవడానికి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పిండి మరలు, నూనె గానుగలను ఏర్పాటు చేసుకోని ఆర్థిక వనరుల ను సమకూర్చుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే 30%సబ్సిడీ అందజేస్తుందని గుర్తు చేశారు. పురుషులతో సమానంగామహిళలు వ్యాపారాలు చేసి జీవనోపాధిని మెరుగుపరచుకోవాలని అన్నారు. మహిళా సంఘంలోని నిధిని సద్వినియోగం చేసుకొని పొదుపు సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం కర్ణే తాండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మామిడిమాడలో కంటి వెలుగు పరక్షలకు విచ్చేసిన మహిళలతో మాట్లాడి శిబిరంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం అరుణ, ఏపీఎం నాగమణి, సీసీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్డీఓ రేణుక

## యాసంగి ఆముదం పంటలో ఎక్కువ లాభాలు..

### వ్యవసాయ శాస్త్రసవేత్త డా,గోవర్ధన్

**అయిజ,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** రైతులు యాసంగి పంటగా ఆముదం వేసి తక్కువ ఖర్చు తో ఎక్కువ లాభాలు పొందాలని పాలెం ప్రాంతీయ వ్యవసాయ శాస్త్రవేత్త డా.గోవర్ధన్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని దేవబండ గ్రామంలో వేసిన ఆముదం పంటలను బుధవారం వారి శాస్త్రవేత్తల బృందం, స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన రైతు అవగాహన సమావేశంలో శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా రైతులు వర్షాకాలం పంట ముగిసిన వెంటనే యాసంగి పంటగా సెప్టెంబర్ చివరన ఆముదం పంట వేసుకోని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని రైతులకు సూచించారు. ఇతర పంటలు వరి, వేరుశనగ వంటి పంటలకు ఎక్కువ పెట్టుబడి వస్తున్నందున రైతులు మొత్తం ఆముదంపై దృష్టి కేంద్రీకరించాలని శాస్త్రవేత్తలు రైతులను కోరారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో దేవబండ గ్రామంలో 40 ఎకరాల్లో ఆముదం సాగు చేయడం హర్షించదగ్గ విషయమని రైతులను అభినందించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏడీఏ సక్రియ నాయక్, ఏవో శంకర్ లాల్, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.సాదయ్య, డా.ఈశ్వర్ రెడ్డి, డా.నలిని, డా.మాధురి, డా.ఎం.శంకర్, ఏఈఓ లు పవన్, యువరాజ్ లతో పాటు గ్రామ ఉపసర్పంచ్ జయన్న, దేవబండ, అయిజ గ్రామాల రైతులుపాల్గొన్నారు.



ఆముదం సాగు చేసిన రైతులను అభినందిస్తున్న వ్యవసాయశాస్త్రసవేత్తలు

## జంగమాయపల్లిలో మార్మోగిన శివనామ స్మరణ..

**పెద్దమందడి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** మండలంలోని జంగమాయపల్లిలో బుధవారం శివమాలాధారణ చేసిన స్వాములు మహాపడి పూజ కార్యక్రమం చేపట్టారు. గురుస్వాములు సిద్దయ్య, బాలచంద్ర య్య శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం స్వామి వారి మహాపడి పూజలు చేశారు. దీంతో గ్రామంలో శివనామస్మరణ మార్మోగింది. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో శివమాలాధారణ చేసిన స్వాములు పూజలు పాల్గొన్నారు. మాలాధారణ చేసిన స్వాములు వచ్చే శివరాత్రి నాటికి 41రోజుల మండలకాల దీక్ష పూర్తి చేసుకోని శ్రీశైలం మల్లన్న సన్నిధిలో ఇరుముడులు సమర్పిస్తామని గురుస్వాములు పేర్కొన్నారు. అనంతరం శివభక్తులతో పాటు గ్రామస్థులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.



మహాపడి పూజ కార్యక్రమంలో శివస్వాములు

## స్టేషన్ రైటర్స్‌లో నైపుణ్యం:ఎస్పి




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహా

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** స్టేషన్ రైటర్స్, వర్టికల్ సిబ్బంది నైపుణ్యం కలవారిని ఎస్పీ నరసింహా ప్రసంశించారు. జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో స్టేషన్ రైటర్స్, టెక్నికల్ టీం, వర్టికల్ సిబ్బందితో ఎస్పీ సమావేశం నిర్వహించారు.సరైన సమయానికి చార్జ్ షీట్, స్టేషన్ రిపోర్ట్, ఎఫ్ఐఆర్ ఇతర ఫైనల్ రిపోర్ట్స్ అప్‌లోడ్ చేస్తే స్టేషన్ ముందంజలో ఉంటుందన్నారు. స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలకు గురైన దరఖాస్తుదారుడు ఎవరైనా స్టేషన్‌కు రాగానే 24గంటల్లోపే సంబంధిత దరఖాస్తుదారుడి వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, డీఎస్పీ మధు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సురేశ్, అప్పలనాయుడు, టెక్నికల్ టీం ఎస్సై రాఘవేందర్, వరలక్ష్మి ఉన్నారు.

## గార్లపాడ్ మండలం చేయాలని సంతకాల సేకరణ



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** గార్లపాడ్ మండలం చేయాలని గత రెండు రోజులుగా సంతకాల సేకరణ చేపట్టినట్లు మండల సాధన కమిటీ సభ్యులు తెలిపారు. ఈమేరకు కలెక్టర్ వినతి సమర్పించగా పైఅధికారులకు నివేదిక సమర్పిస్తామని చెప్పినట్లు వివరించారు. ఈమేరకు వారం రోజులు పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు గుర్తుచేశారు. ఈ సందర్భంగా బుధవారం కూడా గ్రామంలో మండల ఏర్పాటును అంగీకరిస్తూ కోరుతు స్థానికులతో సంతకాలు సేకరించారు.

## నేడు మైనారిటీ లోన్స్ లబ్దిదారుల ఎంపిక..

**జడ్చర్ల,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ అందజేస్తున్న రుణాలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జడ్చర్ల శాఖ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాదేపల్లి గ్రామీణ వికాస్ బ్యాంక్ తదితర బ్యాంక్ లు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

## డోలారోహణలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..



**దేవరకద్ర,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** మండలంలోని హాజీలాపూర్ లో బుధవారం జరిగిన ప్రతాప్ రెడ్డి మనవడి డోలారోహణ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆయన ఆశీర్వదించారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం..

**గండీడ్,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** గండీడ్ మండల కేంద్రంలో కొమిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీఓ ఉపేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. సిబ్బంది అందరు సమయానికి హాజరై శిబిరానికి వచ్చే ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావలసినటువంటి అద్దాలను అందజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రబాకర్ రెడ్డి, ఎంపీటీసీ రాధాంజనేయులు, ఎంపీడీఓ ఉపేందర్ రెడ్డి, డా.చంద్రశేఖర్, క్యాంప్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు వెంకటయ్య, బాలకృష్ణయ్య, ఆంజనేయులు, సిబ్బంది,ఆ శ వర్కర్లు శైలజ భగవంతమ్మ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులకు పోడు పట్టాలను అందించాలి...

## -ఈ నెల 11వ తేదీ లోపు రైతులకు పట్టాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలి..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లాలో 1950 మంది అర్హులైన పోడు, భూమి రైతులకు పోడు పట్టాలు ఈ నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇచ్చేందుకు సన్నద్ధం కావాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈర్ల శ్రీధర్ జిల్లా అధికారులకు సూచించారు. బుధవారం నాగర్‌కర్నూల్ కలెక్టర్ కా ్యంపు కార్యాలయంలో రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(ప్రొడక్షన్ మరియు విజిలెన్స్ ఎలుసింగ్ మేరు, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌లతో కలిసి పోడు భూముల పట్టాలపై ఆర్డీఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో అర్హులైన వారికి పోడు పట్టా పాసు పుస్తకాలు ఇచ్చే విధంగా ఫిబ్రవరి 11 తేదీ లోపు జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి, ఆర్ఓ ఎఫ్ ఆర్ చట్టంలో చూపబడిన నిబంధనలకు లోబడి ఉన్న మొదటి విడతలో అర్హులైన 1950 మంది రైతుల పాస్ పుస్తకాలను సిద్ధం చేసేలా కార్యచరణను పూర్తి చేసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అన్ని అర్హులై ఉండి ఆధారాలు సమర్పించిన 1950 మంది పోడు రైతుల ధృవపత్రాలను పరిశీలించి, వారికి సంబంధించిన ఓటర్ ఐడీ, రేషన్ కార్డు లేదా గ్రామ పెద్ద ధృవీకరణ పత్రంలో ఏదైనా ఒక ఆధారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఈ నెల 11వ తేదీ లోగా జిల్లా స్థాయి కమిటీలు ఆమోదం తెలిపి రాష్ట్ర స్థాయి కమిటీకి చేరవేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోడు పట్టాల కోసం ఇప్పటికే 300 ధరఖాస్తులను జిల్లా కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. జిల్లాలో వంద శాతం సర్వే, వెరిఫికేషన్ పూర్తైందన్నారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో 1082 ధరఖాస్తులు, కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 798 ధరఖాస్తులు, కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో 43 ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. రానున్న రెండు రోజుల్లో అర్హులైన వారి వివరాలను నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మనుచౌదరి, మోతిలాల్, జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్, గోపిరెడ్డి, ఎండీఓ నవీన్‌రెడ్డి, అధికారులు అనిల్ ప్రకాష్, పాండునాయక్, హన్మనాయక్, నాగలక్ష్మి, రాజేష్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, జాఫర్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈర్ల శ్రీధర్



రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఏలుసింగ్ మేరుకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ విరాళం

**వెల్దండ, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ స్లాబ్ నిర్మాణానికి తలకొండపల్లి జెడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల వెంకటేష్ స్టీల్, సిమెంట్‌తో పాటు కంకర, ఇసుకను సమకూర్చగా... బుధవారం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దేవాలయ నిర్వాహకులకు సామాగ్రిని అందించారు. దేవాలయ నిర్మాణాలకు ఉప్పల వెంకటేష్ సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు.



## దేవాలయ నిర్మాణానికి నాగులునాయక్ విరాళం..

**వెల్దండ, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**మండలపరిధిలోని రాఘాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్ రూ.51వేల విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా నాగులునాయక్ మాట్లాడుతూ దాతల సహకారంతో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయాన్ని త్వరితగతిన, నాణ్యతగా నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మెండె కొండలుయాదవ్, రామస్వామి, బుచ్చిరెడ్డి, నర్సింహ్మా, వెంకటేష్, నర్సింహ్మారెడ్డి, చంద్‌పాష, తిరుపతయ్య, కృష్ణ తదితరులు ఉన్నారు.



## నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

**వెల్దండ, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మ బుధవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటమ్మ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరి మహేశ్వరి, వార్డు సభ్యులు మార్కండేయ, కృష్ణయ్య, యాదగిరి, వెంకటయ్య, సైదయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.



## జోరుగా కొనసాగుతున్న హత్ సే హత్ జోడో యాత్ర...

**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వ ర్యంలో కల్వకుర్తిలో 3వ రోజు హత్ సే హ త్ జోడో యాత్ర జోరుగా కొనసాగుతోం ది. హత్ సే హత్ జోడో అభియాన్ కార్యక్ర మంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో నిర్వహించిన వివిధ సంక్షేమ పథకాలను, నీతివంతమైన పాలన గురించి రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లెపల్లి జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, గోపాల్, సైదులుయాదవ్, దాస్యనా యక్, ఆంజనేయులు, శంకర్‌నాయక్, షాకర్, శ్రీను, పాండురంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## కౌకుంట్లలో విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ..

**దేవరకద్ర,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుదవారం పదవతరగతి విధ్యార్థులకు బీఆర్ఎస్ నాయకులు స్టడీమెటేరియల్(ఆల్ఇన్‌వన్) పంపి ణీ చేశారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం స్వర్గీయ ఆల రఘుపతిరెడ్డి చారిట బుల్ ట్రస్ట్ ద్వారా వీటిని విధ్యార్థులకు పంపిణీ చేశారు. మారిన పరీక్షపేపర్లను దృష్ఠిలో పెట్టుకొ ని ఎమ్మెల్యే ఆల ప్రత్యేకంగా పదవతరగతి విధ్యార్థులకోసం ఈ స్టడీమెటేరియల్(ఆల్ఇన్‌వన్) త యారు చేయించారు. పాఠశాలలోని దాదాపు 84 మంది విధ్యార్థులకు ఈ స్టడీమెటేరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణశ్రీకాంత్,వైస్ యంపీపీ తుమ్మల సుజాతశే ఖర్‌రెడ్డి,యంపీటీసీ కిష్టన్న,సర్పంచులు సకిలాల శివరాజ్,శ్రీనివాస్‌రావులతో పాటు నాయకులు శ్రీకాంత్,రామకృష్ణ,తుమ్మల శేఖర్‌రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్‌హాఖ్‌లతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి..

### కౌకుంట్ల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత

**దేవరకద్ర,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని దేవరకద్ర మం డలం కౌకుంట్లలో బుధవారం తహశీల్దార్ శివరాజ్‌కు ఏఐకేఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. అలాగే డాక్టర్ స్వామి నాథన్ కమీషన్‌ను అమలుచేయాలని వారు డిమాండ్‌చేశారు. పేద,మద్యతరగతి రైతుల రుణాలను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఐకేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిహెచ్.రాంచందర్,జిల్లా కమిటీ సభ్యులు కొండారెడ్డి, రాజిరెడ్డి,శివారెడ్డి,దశరథ, కిష్టారెడ్డి,యంద్రన్న,ఇఫ్యూ జిల్లా అధ్యక్షుడు సాంభశివుడు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో బిజేపి కార్యవర్గ సమావేశం..

**దేవరకద్ర,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** దేవరకద్ర ఉమ్మడి మండల పరిదిలోని కౌకుంట్ల మండల బిజేపి కార్యవర్గ సమావేశాన్ని బుధవారం ని ర్వహించారు. మండల అధ్యక్షుడు శ్రీనివా స్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి దేవరకద్ర నియోజకవర్గ బిజేపి ఇంచార్జి ఎగ్గని నరసింహ్ములు ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎగ్గని నరసింహ్ములు మాట్లాడుతూ పార్టీ నా యకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలముందుకు తీసుకెళ్ళాల న్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరు వాత నిరుద్యోగులు ఎక్కువ అయ్యారని ఆయన ఆరోపించారు. దేవరకద్ర నియోజకవర్గ గడ్డ మీద వచ్చే ఎన్నికల్లో బీజేపి జెండా ఎగురడం ఖాయమన్నారు. దీనికి బీజేపి నాయకులు సిద్దంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో బిజేపి జిల్లా నాయకులు గొల్ల అంజనేయులు,నాయకులు కోట్ల శ్రీనివాస్‌రెడ్డి,వడ్లబాల్‌రాజ్,సంగాల రవీందర్‌రెడ్డి,సింగారపు కృష్ణారెడ్డి,అంజనేయులు,శ్రీనివాస్‌యాదవ్,అంజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి,వెంకటేశ్ గౌడ్,నరేంద్రగౌడ్‌లతో పాటు బూత్‌ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీహరి..

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** ఖిల్లాఘణపురం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐ గా శ్రీహరి బుధవారం పదవి బాద్యతలు స్వీక రించారు. నూతన ఎస్ఐ శ్రీహరి జోగులాంబ గద్వాల జిల్లా నుండి బదిలీపై వచ్చారు. మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్సై శ్రీహరి తెలిపారు. గతంలో ఎసైంసగా విధులు నిర్వర్తించిన వెంకటేష్ గౌడ్ 22నెలల పాటు మండల ప్రజలకు సేవలు అందించారు. శాంతిభద్రతల పరిరక్షణలో చేసిన సేవలకు మండల ప్రజలు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ కు బాదా హృదయాల తో వీడ్కోలు తెలిపారు. ఎస్ఐ వెంకటేష్ గౌడ్ మండల పరిధిలోని ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రజలకు విధి నిర్వహణలో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ..

**మూసాపేట,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** మూసాపేట మండల పరిధిలోని అచ్చాయిపల్లి గ్రామంలో బుధవారం అధికారులతో కలిసి కంటి వెలు గు కార్యక్రమాన్ని జడ్పీటీసీ ఇంద్రయ్య సాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ఇంద్రయ్య సాగర్ మాట్లాడుతూ అందత్వ రహిత తెలంగాణ కోసం తెలంగాణ ప్రభు త్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహి స్తుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండి న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పం చ్ చంద్రశేఖర్, ఎంపీడీఓ స్వరూప, ఎంపీఓ సరోజ, డా.జైపాల్ రెడ్డి, పంచాయితీ కార్య దర్శి సంతోషి, ఏఎన్ఎమ్ రాణి, ఉపసర్పంచ్ ఖాదర్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్, ఆంజనేయులు, వెంకటేష్, రమేష్, శశికళ, ఆశ వర్కర్లు మాధవి, మమత, గిరిజ పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

### -పనులను సకాలంలో పూర్తి చేసేలా అధికారులు చొరవ చూపాలి

### -హైదరాబాద్‌లో ఎమ్మెల్యే నివాసంలో పీఆర్ అండ్ ఆర్అండ్‌బీ అధికారులతో సమీక్షా సమావేశం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**కల్వకుర్తి నియోజకవర్గంలోని పంచాయతీ రాజ్ మరియు ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో ఉన్న అన్ని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో పంచాయతీ రాజ్ మరియు ఆర్అండ్‌బీ శాఖ డీఈ రవీందర్‌కుమార్, డిప్యూటీ డీఈఈ జలందర్, ఏఈ రవితేజ, ఈఈ తిరుపతిరెడ్డి, దుర్గప్రసాద్, కృష్ణయ్య, విద్యాసాగర్, పరమేష్, సూర్య వంశీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్ల భవనాలు మరియు పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో ఉన్న అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనులను త్వరితగతిన, నాణ్యవంతంగా పూర్తి చేయాలని, ఆ దిశగా అధికారులు చొరవ చూపాలన్నారు. సకాలంలో కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. అనంతరం ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖ ఉనన్తఆధికారులతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.



అధికారులతో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించండి...

**గద్వాల,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని గ్రామపంచాయితీలలో పంచాయితీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూలు చేసి అందులో 8% సెస్ అమౌంట్ ని గ్రంథాలయాల అభివృద్ధి కోసం కేటాయించాలని జిల్లా గ్రంథాల సంస్థ చైర్మెన్ జంబు రామన్ గౌడ్ అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గద్వాల మండలం అనంతపురంలో ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల ద్వారా గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ క్రాంతి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అభ్యర్థులను దృష్టిలో ఉంచుకొని 10 కంప్యూటర్ల కోసం మంజూరు ఇచ్చినట్లు తెలిపారు. అదే విధంగా మండలాల్లో జరిగే సర్వసభ్య సమావేశాలకు జిల్లా గ్రంథాలయ డైరెక్టర్లకు అవకాశం కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాల భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రూ.1.50కోట్లు మంజూరు చేయడం పట్ల చైర్మెన్ తో పాటు గ్రంథాలయ డైరెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్లు ప్రతాప్ గౌడ్, ఎంపీపీ కృష్ణయ్య, లోకేశ్వర్ రెడ్డి, గుమ్మ గోవర్ధన్, సీఎం సురేష్, అరుణ, వయోజన విద్య ప్రాజెక్టు డైరెక్టర్ మహ్మద్ నోమాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ప్రతాప్, గ్రంథాల అధికారి రామాంజనేయులు పాల్గొన్నారు.

# హైవే పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలి:సీఐ సీతయ్య

**నారాయణపేట,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** నేషనల్ హైవే 167పై పెట్రోలింగ్ వాహనాలను సీఐ సీతయ్య ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి హైవే పై ఎలాంటి ఆక్సిడెంట్‌లు కాకుండా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో నేషనల్ హైవే 167పై మరికల్ పోలీస్ లిమిట్స్‌లోని లాల్కోట చౌరస్తా నుండి కృష్ణ బోర్డర్ వరకు రెండు పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ రహదారిపై ఎలాంటి వాహనాలు నిలపకుండా చూడాలని రహదారిపై ప్రైవేటు వాహనాలకు ఎలాంటి సమస్యలు ఉన్న త్వరగా మెకానిక్ సహాయంతో క్లియర్ చేయాలని రహదారికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఆక్సిడెంట్ లు జరిన వెంటనే స్పందించి క్షతగాత్రులకు తక్షణ సహాయం చేసి ఆసుపత్రికి పంపించాలని, ఆక్సిడెంట్ జరిగిన ప్రాంతంలో కోన్స్, బారికెట్స్ ఏర్పాటు చేసి వేరే వాహనాలకు గుర్తించేట్లుగా ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. రహదారులపై అక్రమ రవాణా, దొంగతనాలు, దోపిడీ లు జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారుల మలుపులు దగ్గర సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని రహదారిపై విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజిబుల్ ఉండి విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవ చేయాలని సీఐ తెలిపారు.



పెట్రోలింగ్ వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ సీతయ్య

# వెల్దండ మండల పరిధిలోని ఉప సర్పంచ్‌ల ఆత్మీయ సమావేశం

**వెల్దండ, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని బండోనిపల్లి గ్రామ శివారులో వెల్దండ మండల పరిధిలోని అన్ని గ్రామాల ఉప సర్పంచ్‌లు బుధవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్‌లందరు సమావేశమై ఒకరిని ఒకరు అప్యాయంగా పలుకరించుకొని వారి వారి గ్రామాల్లో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకున్నారు. సంఘం నాయకులు రాజునాయక్, నిరంజన్, నర్సింహ్మ ముదిరాజ్‌లు మాట్లాడుతూ ఉప సర్పంచ్‌లను అధికార కార్యక్రమాల్లో భాగస్వాములు చేసి గుర్తింపు ఇవ్వాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ఇతర కార్యక్రమాల్లో వారికి సమాచారమిచ్చి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉప సర్పంచ్‌లను మమేకం చేసి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని, వచ్చే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ఉప సర్పంచ్‌లు కలిసికట్టుగా ఉండి తమ సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. సమావేశంలో ఉప సర్పంచ్‌లు ఎండీ.అలీ, సులోచనమ్మ, జంగమ్మ, వాలీదేశ్యానాయక్, రమేష్‌గౌడ్, లక్ష్మి వెంకట్రామ్, సురేందర్, కీమ్యానాయక్, పాండునాయక్, చిన్ననాయక్, లక్ష్మిమారుతి, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.



ఉప సర్పంచ్‌ల ఆత్మీయ సమావేశం

# నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని సన్మానించిన సర్పంచ్ దార్లకుమార్

**వెల్దండ, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**వెల్దండ మండల నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తిర్మన్‌దాస్ నాగరాజుగౌడ్‌తో పాటు కమిటీ సభ్యులను బుధవారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సర్పంచ్ దార్లకుమార్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వ్యవహరిస్తారని, సమాజాభివృద్ధికి జర్నలిస్టులు తమ వంతు పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కమిటీ జక్కుల కృష్ణయ్య, నూకం శ్రీనివాసులు, మిర్యాల రాజయ్య, బొమ్మిశెట్టి శ్రీనివాసులు, మల్లేష్, రామకృష్ణ, మల్లేష్ ముదిరాజ్, కరుణాకర్‌గౌడ్, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య, పర్వతాలు, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.



ప్రెస్‌క్లబ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## పే స్కేల్ హామీ నెరవేర్చిన సీఎం కేసీఆర్‌కు క్షీరాభిషేకం..



**కోయిలకొండ,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సెర్ప్ ఉద్యోగస్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పే స్కేల్ హామీని అమలు చేసినందుకు బుధవారం మండల కేంద్రమైన కోయిలకొండ లోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా సెరుపు ఉద్యోగస్తులకు జిల్లా కార్యదర్శి, మండల ఐకెపీసీసీ మల్లేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పే స్కేలు కళ నేడు నిజమైందని ఆయన అన్నారు. సెర్ప్ ఉద్యోగస్తులకు పే స్కేలు అమలు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు జిల్లా సెర్ప్ ఉద్యోగుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఐకెపీ ఏపీఎం విజయ కుమారీ, ఐకెపీ సీసీలు బద్రు నాయక్, నరేస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన మదనాపురం తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు



**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కలెక్టర్ గా బాద్యతలు స్వీకరించిన తేజస్ నంద్ లాల్ పవార్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మదనాపురం జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, మదనాపురం తహసిల్దార్ నరేందర్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిట్లి యాదగిరి, సర్పంచ్ రామ్ నారాయణ, మదనాపురం మార్కెట్ చైర్మెన్ శ్రావణ్, గోపన్‌పేట సర్పంచ్ ఆంజనేయులు, గోవిందహళ్లి సర్పంచ్ శ్రీనివాసులు, మండల బీఆర్ఎస్ నాయకులు తిరుపత య్య, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాసులు, నరసింహ యాదవ్, పరమేష్, రవి కుమార్, రామచంద్రయ్య లు ఉన్నారు.

## సీసీ రోడ్డుకు భూమి పూజ..



**పాన్‌గల్,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బహదూర్‌గూడెం గ్రామంలో ప్రభుత్వం నుండి మంజూరైన సీసీ రోడ్డుకు ఎంపీపీ శ్రీధర్ రెడ్డి భూమి చేశారు. బుధవారం బహదూర్‌గూడెం గ్రామ సమీపంలోని వ్యవసాయ పురానికి వెళ్లే రహదారి కోసం రూ.20లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులకు భూమి పూజ గావించారు. సర్పంచ్ విష్ణు నాయుడు, టీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు తిరుపతయ్య నాయుడు ల ఆధ్వర్యంలో రోడ్డు పనులు ప్రారంభించారు. అలాగే గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేసే విధంగా గ్రామ నాయకులు కృషి చేయాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఆంజనేయులు, నగేష్ నాయుడు తో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.